## ప్రశ్న:

# "సంఘము యొక్క నిత్యగమ్యాన్ని గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది?"

## జవాబు:

*నమ్మకమైన వారికి వేచియున్న బహుమానముపై ఈ చివరి ప్రశ్న కేంద్రీకరింపబడింది (ప్రకటన 2:10). ఈ పఠనం ప్రతి పాఠకుని నమ్మకమైన క్రొత్త నిబంధన సంఘ సభ్యునిగా ఉండ కోరుకునేలా చేస్తోందని మేము నిరీక్షిస్తున్నాం.*

క్రీస్తునందు దేవుని నిత్యసంకల్పం ననుసరించి సంఘం స్థాపింపబడిందనే తలంపు ఎంతటి పులకరింపును కలిగిస్తుంది! సంఘమునందు సంకల్పించబడిన దేవుని "నానా విధమైన జ్ఞానము తరతరములకు సదాకాలము నిలిచియుంటుంది" (ఎఫెసీ. 3:10, 11, 21). ప్రేమమయుడగు దేవుని మనస్సులో, పరలోకంలో సంఘముయొక్క నిత్యగమ్యం జగత్తు పునాది వేయబడక మునుపే నిర్ణయించబడడం వాస్తవం (1 పేతురు 1:20).

నిజముగా, ఒకడు "దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును" అనుభవించుతూ (హెబ్రీ. 6:5), పరలోక సంబంధమైన లోకాన్ని గూర్చి బైబిలు వర్ణనలను ధ్యానించుతూ ఉంటే, ఆ రుచిని ఒకడు తెలిసికొంటాడు. మన నిత్యగమ్యాన్ని గూర్చి అనేక విధములైన ఉదాహరణలను ఉపయోగించుతూ, శ్రేష్ఠమైన ఆ లోకం కొరకు వాంఛించేలా బైబిలు చేస్తుంది.

### జీవ వృక్షంలో పాలు పొందడం

ఏదెను తోటలో, తెలివినిచ్చు వృక్షంతోపాటు, "జీవవృక్షమని" పిలువబడే, జీవాన్ని యిచ్చే శక్తిగల వృక్షంకూడా ఉంది. అది కన్పించేది, చేతులతో తాకి చూచే చెట్టు. ఒకడు "తన చెయ్యి చాపి" ఆ వృక్షఫలములను తీసికొని "తిని, నిరంతరం జీవించగలడు" (ఆది. 3:22). ఆదాము, హవ్వలు అయోగ్యులుగా రుజువు చేయబడినప్పుడు, విలువైన ఆ వృక్షమునుండి వారిని వేరుచేసి, దానిని కాయుటకు దేవుడు కెరూబులను పంపాడు. అది ఆ తోటలో ఎంత కాలం ఉందో, ఆ తరువాత అది ఏమైయుందో ఎవనికిని తెలియదు. ఆదికాండం తరువాత అరవై నాల్గు పుస్తకాలలో కూడా దాని ప్రస్తావనే బైబిల్లో రాలేదు (సామెతలు 11:30 సహా మినహాయింపేమీ కాదు). అయినా, పరలోకం యొక్క నిత్య సంకల్పమునుబట్టి, ఆ వృక్షము మరువబడలేదు. దాని గూర్చిన ఆలోచన ప్రకటన

గ్రంథమందు తిరిగి నూతనపరచబడింది – భూసంబంధమైన, కన్పించే వృక్షంగా యికమీదట లేదు, కాని, పరలోకంలో ఆత్మసంబంధమైన ఉదాహరణగా అది నిలిచియుంది. ఏదెను వృక్షముచే ప్రాతినిధ్యం చేయించబడిన జీవము, పరలోకపు వృక్షముచే యిప్పుడు బయట పెట్టబడింది (ప్రకటన 2:7).

సాధారణమైన ప్రజలు జీవాన్ని ప్రేమించి మంచి దినాలు చూడగోరతారు (1 పేతురు 3:10). జీవాన్ని ప్రసాదించడానికి, అది సమృద్ధిగా కలగడానికి క్రీస్తు అవతరించారు (యోహాను 10:10). మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చింది ఆయనే (2 తిమోతి 1:10). “మరణముయొక్క బలముగల వానిని ... మరణముద్వారా నశింపజేయుటకును జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని ఆయనే విడిపించగలడు” (హెబ్రీ. 2:14, 15). “భయ పడకుము, నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి” అని చెప్పగలిగింది ఆయన ఒక్కడు మాత్రమే (ప్రకటన 1:17, 18).

ప్రభువైన యేసు చేసిన ఉపకారమునుబట్టి, సంఘములోని నమ్మకస్థులైనవారు – జీవవృక్షము అలంకారంగా ఉండే స్థలంలో ఉండేలా ఆధిక్యతను పొందారు. అక్కడ ఫలములను సమీపింపకుండ ఏ కెరూబును ఆటంకపరచదు. అయినా, ప్రతి సంఘ సభ్యుడును దాని తినడు. “ఆ వయస్సు వచ్చినవారుగా భావించబడినవారును, మృతులలో నుండి పునరుత్థానమును పొందినవారు మాత్రమే,” దానికి హక్కుగలవారైయుంటారు. పరలోకపు వృక్షఫలమును తినే వారు యికను ఎన్నటికిని చనిపోరు, ఎందుకంటే, “వారు పునరుత్థానములో పాలివారైయుండి, దేవదూత సమానులును దేవుని కుమారులునై యుందురు గనుక వారికను చావనేరరు” (లూకా 20:35, 36).

జీవవృక్షము యొక్క మొదటి స్థలం “ఏదెను” అని పిలువబడిన తోట, ఆ మాటకు ఆనందదాయకమైన అని అర్థము. ఆ వృక్షమున్న రెండవ స్థలము “పరదైసు” – అంటే “ఉద్యాన వనం లేదా ప్రత్యేక రక్షణ, సంతోషకరమైన స్థలము,”[1] “దేవుని యొక్కయు గొర్రెపిల్ల యొక్కయు సింహాసనమునుండి ... ప్రవహించుచున్న స్ఫటికమువలె మెరయునట్టి జీవ జలముల నది” కలిగియున్న ఉద్యాన వనం లేక తోటవలె పరలోకము చిత్రింపబడింది (ప్రకటన 22:1). “ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షముయొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును” (ప్రకటన 22:2).

## జీవ కిరీటమును ధరించుకొనుట

నమ్మకస్థులైన సంఘ సభ్యులయొక్క నిత్య గమ్యమును సూచించే రెండవ రూపకాలంకారం కిరీటమును ధరించు కొనుట (ప్రకటన 2:10). వాగ్దానం చేయబడిన కిరీటము రాజ మకుటము కాదు. రాజ మకుటమనేది, వారసుడైన తన కుమారునికి రాజు విడిచి వెళ్లే రాజ కిరీటము. అలంకారంగా మాట్లాడితే, అది స్టెఫనోస్, అంటే –

ప్రాచీన ఒలింపిక్ క్రీడలలో గెలిచిన వానికి యిచ్చే బేడ్జ్, పూల కుచ్చము, లేదా దండ. ఒలింపిక్ యొక్క పుష్ప మకుటము క్షయమైనది, కాని క్రైస్తవుని కిరీటము అక్షయమైనది (1 కొరింథీ. 9:25). ఒలింపిక్ కిరీటము వాడిపోయేది, క్రైస్తవుడు వాడబారని మహిమ కిరీటాన్ని పొందుతాడు (1 పేతురు 5:4). పరలోక సంబంధమైన రాజ్యంలో తన కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నట్టు పౌలు ఆనందించాడు (2 తిమోతి 4:8).

## మన్నాను భుజించడం

నిత్యజీవాన్ని గూర్చిన మూడవ చిత్రం హెబ్రీయుల అరణ్య భూమిలోని ప్రయాణం వద్దకు కొనిపోతుంది. అద్భుతరీతిగా దేవుడు వారికి భోజనాన్ని ప్రసాదించకుండ ఉన్న ట్టయితే ఆ జనులు నశించిపోయి ఉండేవారే. రాత్రులందు "మంచు పాళెముమీద కురిసినప్పుడు మన్న దాని వెంటనే పడెను" (సంఖ్యా. 11:9). "దాని రుచి తేనెతో కలిపిన అపూపములవలె నుండెను" (నిర్గమ. 16:31). నలభై ఏండ్ల అరణ్య ప్రయాణ కాలమంతటిలో ఈ ఆహారముచేత దేవుడు జనులను పోషించుతూ వచ్చారు. పరలోకము నుండి వచ్చిన ఈ ఆహారాన్ని సెప్టూజింట్ *arton angelon,* "దేవదూతల ఆహారము" అని పిలిచింది (కీర్తన. 78:25). అంటే, దేవదూతలద్వారా దేవుడు ఈ ఆహారం అందించాడనే భావమైయుండవచ్చు. హెబ్రీయులకు ప్రసాదించిన భౌతికమైన మన్నా మరణము, జీవము అనే వాటి మధ్య వ్యత్యాసాన్ని కలిగించినట్టే, విమోచింపబడినవారు ఆత్మసంబంధంగా పరలోకంలో నిరంతరం జీవించు నిమిత్తం వారి పోషణను "మన్నా" అని పిలువబడింది (ప్రకటన 2:17).

## చెక్కబడిన తెల్లని రాతిని ఇవ్వడం

నిత్యం ఆశీర్వాదమును గూర్చిన నాల్గవ వర్ణన, నమ్మకస్థుడైన ప్రతి క్రైస్తవునికి ప్రభువు తెల్లని రాతిని ప్రసాదించడంలో యివ్వబడింది (ప్రకటన 2:17). రోమీయుల విచారణలలో, తీర్పు అనేది దోషికి నల్లరాతిని యివ్వడంలోను, నిర్దోషిగా తీర్పు పొందినవానికి తెల్లరాతిని యివ్వడంలోను సూచింపబడుతూ ఉండేది. పరమునకు సంబంధించిన లోకంలో నేడు ఆత్మ నియమంలో నడిచేవారి విషయంలో సత్యమైయున్నట్టు, "క్రీస్తు యేసు నందున్నవారికి ఏ శిక్షావిధియులేదు" (రోమా 8:1). తెల్లరాతిని యిచ్చేది వ్యక్తిగతమైన రక్షణకు నిర్దోషియని తీర్పు పొందడాన్ని సూచిస్తుంది. అది సంఘమంతా పొందే తెల్లరాయి కాదు సుమీ; ప్రతి నమ్మకమైన క్రైస్తవుడు పొందే భాగ్యం.

పైగా, పొందినవానికి తప్ప మరి యితరులకు తెలియని క్రొత్త పేరు అందు వ్రాయ బడుతున్నందున, ప్రభువు వద్దనుండి వ్యక్తిగా పొందే వ్యక్తిగతమైన గుర్తింపు, బహుమానాల ప్రమాణాన్ని అది సూచిస్తున్నట్టుంది. ఒకని పరలోకానికి కొనిపోవడం (నల్లదానికి బదులు తెల్లని రాతిని పొందినట్టు చిత్రించడం) వింతయే, అయితే, ప్రభువు ప్రతిదాని మీద వ్యక్తిగతమైన పేరు వ్రాయడం అనేది శ్రేష్ఠమైన లోకంలో అనుభవించే ఆనంద పరిమాణాలను సూచించినట్టుంది. గనుక, క్రైస్తవులు సాధారణమైన, పాక్షికమైన

బహుమానం కొరకు కాక, "పూర్తి బహుమానం" కొరకు (2 యోహాను 8) పని చేయునట్లు ప్రోత్సహింపబడ్డారు. మార్పుచెంది నమ్మకంగా బ్రతికి పరలోకానికి వెళ్లే ప్రతి వ్యక్తి, ఆ ఆత్మను రక్షణలోనికి నడిపించినవానికి బహుమాన హేతువైయుంటాడు (1 కొరింథీ. 3:14 చూడు). ప్రభువు ప్రత్యక్షమగునప్పుడు, "ఆనందించడానికి" తనద్వారా రక్షణలోనికి నడిపింపబడిన ఆ వ్యక్తి ఆధారమైయుంటాడు. పౌలు థెస్సలొనీకయలోని క్రైస్తవులకు యిలా వ్రాశాడు, "ఏలయనగా మా నిరీక్షణయైనను, ఆనందమైనను 'అతిశయ కిరీట మైనను' ఏది? మన ప్రభువైన యేసుయొక్క రాకడ సమయమున ఆయన యెదుట మీరేగదా. నిశ్చయముగా మీరే మా మహిమయు ఆనందమునై యున్నారు" (1 థెస్స. 2:19, 20).

## తెల్లని వస్త్రములు ధరించడం

పవిత్రమైన జీవితాలను జీవించేలా క్రైస్తవులకు బుద్ధి కలిగించడానికి పరలోకమందు అనుగ్రహింపబడే అయిదవ చిత్రం: "తెల్లని వస్త్రములు" (ప్రకటన 3:5). మైలబట్టల వ్యక్తికి ఏదో చేయవలసిందిగా బయలుదేరిన దేవుని ఆజ్ఞలలో ఒక దానిని యిది జ్ఞాపకం చేస్తుంది: "–ఇతని మలిన వస్త్రములు తీసివేయుడి" (జెకర్యా 3:4). "దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి" (2 కొరింథీ. 7:1), క్రైస్తవులు తమ్మును తాము శుద్ధిచేసికొనుచు పరలోకమందు నిర్మలమును పవిత్రమునగు అంగీని ధరించుకొనుటకు సిద్ధపడతారు. ప్రభువు వారి విషయమై సిగ్గుపడరు; "వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతో కూడ సంచరించెదరు" (ప్రకటన 3:4) అని ఆయన ముందుగనే ప్రకటించారు.

"అర్హులు" అనే పదాన్ని తగిన విధంగా అర్థం చేసికోవాలి. వాస్తవంగా, మన "నీతి క్రియలన్నియు మురికిగుడ్డలవలె" ఉన్నాయి (యెషయా 64:6). "మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే" ఆయన మనలను రక్షించినట్లు పౌలు వ్రాశాడు (తీతు 3:5). ఆయన ప్రతి ఆజ్ఞను మనం అనుసరించి నడిచినా, మనము నిష్ప్రయోజకులమైన దాసులం, మనము చేయవలసిందే చేశాం (లూకా 17:10). మనం కృపవలన రక్షింపబడ్డాం. "అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు" (రోమా 11:6; KJV) గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసీ. 2:8, 9); అయినా, ప్రభువు యొక్క మాటల ప్రకారం మనం చేయనొల్లని యెడల (మత్తయి 7:21), గుమ్మములలోగుండా ఆ పట్టణములోనికి ప్రవేశింపము (హెబ్రీ. 5:9; ప్రకటన 22:14 చూడు). మనము అయోగ్యులమైయున్నప్పటికిని, ఆయన రక్తపు ఊటయందు కడుగబడినప్పుడు, నీతిమంతులనుగా మనలను ఎంచడానికి ఆయన ఇష్టపడుతున్నారు (జెకర్యా 13:1; 1 కొరింథీ. 6:11; ప్రకటన 1:5).

## అధికారం కలిగియుండడం

జయించినవారికి అధికారం అనుగ్రహింపబడడమనేది నిత్య సంతోషపు స్థితిలో మరో భాగమైయుంది. (తన ప్రభావమును కనపరచు దూతలతో కూడ పరలోకమునుండి

అగ్ని జ్వాలలో ప్రత్యక్షమైనప్పుడని స్పష్టమౌతుంది; 2 థెస్స 1:7-9.) దావీదు తనను గూర్చి మాట్లాడిన సంగతిని ప్రభువు జ్ఞాపకం చేసికొన్నాడు. జనముల మీద ఏలుబడి చేయడాన్ని గూర్చి తనతో ప్రభువు తన శిష్యులను చేర్చారు (ప్రకటన 2:27). లోక రాజ్యాలను తన వశం చేసికొనేటప్పుడు క్రైస్తవులు నిజంగానే ప్రభువు పక్షాన ఉంటారు (ప్రకటన 11:15).

ఒక విధంగా, ఈ జీవిత కాలంలో క్రైస్తవులు క్రీస్తుతో కూడా ఏలుబడి చేస్తూనే ఉంటారు. వారు పాపముయొక్క బలమును జయించినప్పుడు వారి శరీరములలో దానిని ఏలనీయకుండ చేస్తారు (రోమా 6:12). వారు యిప్పుడు రాజులు (లేక "ఒక రాజ్యము") యాజకులునై యున్నారు (కొలస్సీ. 1:13; ప్రకటన 1:6; 5:10). వారు భూమి మీద ఏలేది భవిష్యత్‌లో కాదు. ప్రకటన 5:10ని తర్జుమా చేయడంలో KJV; NASBలు తప్పు చేతి వ్రాత ప్రతులను ఉపయోగించారు. వారు భూలోకమందు ఏలేదంతా యిప్పుడే (ప్రకటన 5:10). ప్రభువు వచ్చినప్పుడు భూమి కాలిపోతుంది గనుక, ఏలుబడి చేయడానికి యికను భూలోకం ఉండదు (2 పేతురు 3:10-12).

ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు, క్రైస్తవులు జీవించుతు ఆయనతో కూడా ఏలుబడి చేస్తారు (2 తిమోతి 2:11; ప్రకటన 3:21), తన ఆరోహణము తరువాత వచ్చిన పెంతెకొస్తు దినమున ఆయన జయించినవాడై తన తండ్రి సింహాసనం మీద కూర్చుండి ఏలినట్టే (లూకా 22:29; కొలస్సీ. 1:13 చూడు).[2] తీర్పు తరువాత సమస్తాన్ని తనకు లోబరచిన తండ్రికి అధికారాన్ని తిరిగి అప్పగించి, తానే తండ్రికి లోబడియుంటాడు (1 కొరింథీ. 15:28).

మరొక భావంలో, తీర్పు తరువాత, తన తండ్రితో, ఆయన క్రింద క్రీస్తు నిరంతరం ఏలుబడి చేస్తూ ఉంటాడు (హెబ్రీ. 1:8). దేవుని సింహాసనము క్రీస్తు ప్రభువు సింహాసనముగా యింకా కొనసాగుతూనే ఉంటుంది (ప్రకటన 22:1). ఈ భావంలో క్రైస్తవులు కూడా క్రీస్తుతో నిరంతరం ఏలుతూ ఉంటారు (ప్రకటన 22:5).

## జీవ గ్రంథమందు వ్రాయబడినవారు

నిత్య ఆశీర్వాదము దేవుని ప్రజలకు లభించుననడానికి చివరి అభయం ఆయన సముఖమందు వారికొరకు జ్ఞాపకార్థ గ్రంథమొకటి వ్రాయబడుతుందనేది (మలాకీ 3:16). వాస్తవంగా, దేవుడు దేనిని మరచిపోడు; అయితే (పరిస్థితిని మానవ భాషా రూపంలో పెట్టి) మానవ భాషాసంబంధమైన అలంకారంలో ఈ వాగ్దానాన్ని యిచ్చాడు. తనను ఆనందింపజేసే వారి పేర్లు వ్రాయడానికి ఒక గ్రంథం వ్రాస్తునట్టు ఆయన తెలియజేశాడు.

ఒక దృక్పథంనుండి జగదుత్పత్తి మొదలుకొని పేర్లు జీవగ్రంథంలో వ్రాస్తునట్టు చెప్పబడింది (ప్రకటన 17:8). ఆ గ్రంథంలో పేర్లు వ్రాయబడడమనేది వారి క్రియలనుబట్టి, విశ్వాస్యతనుబట్టి జరిగేదేగాని, నిరంకుశత్వంగా జరిగేది కాదు (ప్రకటన 17:14; 22:12). అందులో వ్రాయబడనివారు నిషిద్ధమైనదానిని, అసహ్యమైనదానిని, అబద్ధమైనదానిని జరిగించేవారు (ప్రకటన 21:27). వ్రాయబడిన పేర్లు తుడిచివేయబడతాయని కూడా మనం హెచ్చరించబడ్డాం (నిర్గమ. 32:33; ప్రకటన 3:5).

అద్భుతములు చేయు శక్తికంటెను శ్రేష్ఠమైనది తమ పేర్లు జీవగ్రంథములో వ్రాయబడడమేనని ప్రభువు తన శిష్యులకు బోధించుతూ తెలియజేశారు (లూకా 10:20).

తన జత పనివారిలో కొందరి పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడినందుకు పౌలు ఆనందించాడు (ఫిలిప్పీ. 4:3). జ్యేష్ఠుల సంఘము పరలోకమందు వ్రాయబడియున్నదని హెబ్రీ లేఖకుడు తెలిపాడు (హెబ్రీ. 12:23).

## క్రీస్తుకు నిశ్చయింపబడిన భార్యయైయుండుట

క్రీస్తుకును తన ప్రజలకునుగల సన్నిహిత ఏకత్వమును బైబిలు వివాహంగా చెప్తుతోంది. అపవిత్రుడైన పాపి సువార్తకు లోబడినప్పుడు, అతడు వెంటనే క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెలో భాగమైయుంటాడు, వాక్యమను ఉదకస్నానముచేత పవిత్రపరచబడతాడు (ఎఫెసీ. 5:26). అలా పవిత్రపరచబడి పరిశుద్ధపరచబడినవాడు, క్రైస్తవుడు, మృతులలో నుండి లేపబడినవానితో వివాహం చేయబడతాడు (రోమా 7:4). ఆ విధంగా క్రీస్తు సంఘము అనే పరిశుద్ధమైన భార్యలో భాగమైయుండి, కళంకమైనను ముడతయైనను అట్టిది మరేదియులేనట్టు చేయబడతాడు (ఎఫెసీ. 5:27). క్రీస్తుతో జత చేయబడిన క్రైస్తవుని ఆనందం వివాహపు ఆనందంతో ఈ విధంగా పోల్చబడింది.

రాబోవు లోకాన్ని గూర్చి ఒకడు ఆలోచించినప్పుడు, క్రైస్తవులు క్రీస్తుకు వివాహం చేయబడిన ఉదాహరణ మార్పు చేయబడుతుంది. ఆ దృక్పథంనుండి, క్రైస్తవుడు యింకను పెండ్లి చేయబడవలసియుంది, కేవలం యిప్పుడు ప్రధానం చేయబడి, రాబోవు జీవితంలో అది జరుగనైయుంది. కొరింథీయు (విని, విశ్వసించి, బాప్తిస్మం పొంది, అపొ. 18:8; 1 కొరింథీ. 1:1, 2), క్రైస్తవులైనప్పుడు, వారు నిశ్చయింపబడిన భార్యయైయున్నారు. వారి వివాహ బంధాన్ని కుదిరించినవాడు పౌలు. అతడు వారితో యిలా అన్నాడు, "దేవాసక్తితో మీ యెడల ఆసక్తికలిగి యున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని" (2 కొరింథీ. 11:2). వివాహము లోకాంతమందు, "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది; ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది" (ప్రకటన 19:7). కొరింథీయులు శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషమునుండి తమ్మును పవిత్రులనుగా చేసికోవాలి (2 కొరింథీ. 7:1). మరియు వారు వివాహపు వస్త్రాలు ధరించుకొంటారు (వారు "ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు" ధరించుకోవాలి; "అవి పరిశుద్ధుల నీతి క్రియలు," ప్రకటన 19:8). ఈ లక్ష్యాలను సాధించే ప్రయత్నాలలో, వారు పెండ్లి కుమారుని రాక కొరకు సిద్ధపడతారు. అది దినములన్నిటి దినమైయుంటుంది! "– గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయుము" అని యోహాను వ్రాశాడు (ప్రకటన 19:9).

ఆ దినమున క్రైస్తవుడు క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తెగా తన్ను తాను చూచుకుంటాడు గనుక, సంతోషకరమైన ఆ వివాహపు విందులో క్రైస్తవుడు ఒక అతిథికంటే అధికమైనవాడై యుంటాడు. తన వివాహపు దినముకొరకు తన్ను తాను పవిత్రురాలుగా ఉంచుకున్న స్త్రీ యొక్క హృదయంలో ఉండే అత్యధికమైన ఆనందమును పోలి క్రైస్తవుని హృదయం తత్ఫలితంగా ఉప్పొంగిపోతుంది.

## ముగింపు

నీవు యింతకు మునుపే ప్రభువు సంఘములో సభ్యుడవు కాకయున్నట్టయితే, వెంటనే సభ్యుడవైయుండాలని మేము అర్థిస్తున్నాం. నీవు నమ్మకమైన సభ్యుడవు కానట్టయితే, నీ మొదటి ప్రేమకు తిరిగి రమ్మని నిన్ను బతిమాలుతున్నాం (ప్రకటన 2:4, 5). ఈ పాఠం చదివేవారి విషయమై మా ప్రార్థన ఏమంటే – ఒక రోజున ప్రభువు యొక్క "వివాహపు విందులో పాలుపొందేలా ఉండాలని!"

---

సూచనలు

[1]పరదైసు అనే మాటకు లేఖనాల్లో మరో భావముంది (లూకా 23:43; 2 కొరింథీ. 12:4). అయితే ఈ రెండవ భావము ఈ పాఠంలో లేదు. [2]ప్రకటన 3:21లో ప్రభువు తన తండ్రి సింహాసనమునందు కూర్చుండియున్నారుగాని, తనది కాదని వెయ్యేండ్ల పరిపాలనా వాదులు ఈ లేఖన భాగాన్ని అపార్థం చేస్తున్నారు. సింహాసనాలు రెండు లేవు; రెండు పరిపూర్ణమైన అధికారాలు లేవు. సాదృశ్యంగా దావీదు సింహాసనము (1 రాజులు 1:35), ప్రభువు సింహాసనమైయుంది (1 దినవృ. 29:23); రెండు సింహాసనాలు లేవు సుమీ.

---

## ద్వంద్వ పౌరత్వము

రోములోగాని రోమన్ కాలనీలోగాని జన్మింపకపోయినా, అపొస్తలుడైన పౌలు రోమా పౌరుడైయున్నాడు. అతని పౌరత్వము వారసత్వంగా లభించింది; తన తండ్రికి ఈ ప్రత్యేకత ఉండేది, గనుక పౌలు – "నేనైతే పుట్టుకతోనే రోమీయుడననెను" (అపొ. 22:28b). పౌలుయొక్క రోమా పౌరత్వము అతనికి గొప్ప ఆధిక్యతలనొసగింది (అపొ. 16:37; 22:25–28; 23:12–27; 25:11, 12లను చూడు); అయినా అత్యధికమైన విలువ తన పరలోకపు పౌరత్వానికి ఉంది (ఫిలిప్పీ. 3:20). తన పాపములను "కడిగి వేసికొన డానికి" పౌలు బాప్తిస్మము పొందిన సమయమునుండి (అపొ. 22:16), అతడు ఈ ద్వంద్వ పౌరత్వాన్ని అనుభవించాడు: ఒకటి రోమా పౌరత్వము, మరొకటి పరలోకపు సహపౌరత్వము (ఎఫెసీ. 2:19).

లూదియయు తన యింటివారును, సువార్త విని విధేయులైనందున (అపొ. 16:14, 15), పరలోకపు సహ పౌరులయ్యారు. ఫిలిప్పీలోని చెరసాల నాయకుని విషయంలోను (అపొ. 16:25–33), అతని యింటివారి విషయంలోను అదే సత్యం. నేడు లోక మంతటిలో, వేలకొలది మంది జనులు, విశ్వసించి, మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందినందున (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16; లూకా 24:46, 47), ఈ ద్వంద్వ పౌరత్వాన్ని అనుభవిస్తున్నారు. వారు భూసంబంధమైన నివాస స్థలంకొరకు కాక, "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో పునాదులుగల ఆ పట్టణం కొరకు" (హెబ్రీ. 11:10), స్వతంత్రముగా ఉన్న పరలోకపు యెరూషలేముకొరకు (గలతీ. 4:26; హెబ్రీ. 12:22), ఎదురు చూచుచున్నారు. నిలువరమైన పట్టణం మనకు యిక్కడ లేదు గనుక ఉండబోవు దాని కొరకు కనిపెట్టుచున్నాము (హెబ్రీ. 13:14b).